నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

21 ఫిబ్రవరి 2024

పేజీలు 8







# మోగిన సివిల్స్ నగారా

## సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్- 2024

**దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కొలువులు.. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్. వీటి కోసం ఏండ్ల తరబడి అభ్యర్థులు అహర్నిశలు శ్రమిస్తారు. దేశంలో అత్యున్నత హోదా పదవులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్ వంటి కీలకమైన పదవుల కోసం ఏటా నిర్వహించే సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్-2024 నోటిఫికేషన్‌ను యూపీఎస్సీ విడుదల చేసింది. ఆ వివరాలు సంక్షిప్తంగా....**

### యూపీఎస్సీ

- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఏటా సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్స్‌ను నిర్వహిస్తుంది. ఈ నోటిఫికేషన్ ద్వారా ఐఏఎస్, ఐపీఎస్ తదితర 21 రకాల పోస్టులను భర్తీ చేస్తుంది. రెండంచెల పద్ధతిలో నిర్వహించే ఈ పరీక్ష సుమారు ఏడాదిపాటు షెడ్యూల్ ప్రకారం జరుగుతుంది. మొదటిదశ ప్రిలిమ్స్ నోటిఫికేషన్ ప్రస్తుతం విడుదలైంది. దీనిలో అర్హత సాధించిన వారికి రెండోదశ మెయిన్స్‌కు ఎంపికచేస్తారు. మెయిన్స్‌లో అర్హత సాధించినవారికి ఇంటర్వ్యూలు నిర్వహించి, తుది ఫలితాలను ప్రకటిస్తారు.

### సివిల్స్ ఎగ్జామ్ ద్వారా భర్తీచేసే పోస్టులు

**మొత్తం 21 రకాల అఖిల భారత సర్వీసులు ఉన్నాయి.**

1. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ (ఐఏఎస్)
2. ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్)
3. ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్)
4. ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీస్ (గ్రూప్ ఏ)
5. ఇండియన్ సివిల్ అకౌంట్స్ సర్వీస్ (గ్రూప్ ఏ)
6. ఇండియన్ కార్పొరేట్ లా సర్వీస్ (గ్రూప్ ఏ)
7. ఇండియన్ డిఫెన్స్ అకౌంట్స్ సర్వీస్
8. ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్ సర్వీస్ (గ్రూప్ ఏ)
9. ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (గ్రూప్ ఏ)
10. ఇండియన్ పోస్టల్ సర్వీస్ (గ్రూప్ ఏ)
11. ఇండియన్ పీ అండ్ టీ అకౌంట్స్ అండ్ ఫైనాన్స్ సర్వీస్ (గ్రూప్ ఏ)
12. ఇండియన్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సర్వీస్ (గ్రూప్ ఏ)
13. ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (కస్టమ్స్ అండ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్) (గ్రూప్ ఏ)
14. ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఇన్‌కం ట్యాక్స్) (గ్రూప్ ఏ)
15. ఇండియన్ ట్రేడ్ సర్వీస్ (గ్రూప్ ఏ) (గ్రేడ్ 3)
16. ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్ (గ్రూప్ ఏ)
17. ఆర్మ్‌డ్ ఫోర్స్ హెడ్‌క్వార్టర్స్ సివిల్ సర్వీస్ గ్రూప్ బీ (సెక్షన్ ఆఫీసర్స్ గ్రేడ్)
18. ఢిల్లీ, అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, డామన్ డయ్యూ & దాద్రా నగర్ హవేలి సివిల్ సర్వీస్ గ్రూప్ బీ,
19. ఢిల్లీ, అండమాన్ నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, డామన్ డయ్యూ అండ్ దాద్రా, నగర్ హవేలి పోలీస్ సర్వీస్ గ్రూప్ బీ
20. పాండిచ్చేరి సివిల్ సర్వీస్ గ్రూప్ బీ.
21. పాండిచ్చేరి పోలీస్ సర్వీస్ గ్రూప్ బీ

- **మొత్తం ఖాళీల సంఖ్య -1056**
- **వీటిలో 40 ఖాళీలు పీహెచ్‌సీ కేటగిరీకి కేటాయించారు.**

### ఎవరు అర్హులు..?

- భారతీయులై ఉండాలి. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. ఫైనల్ ఇయర్ డిగ్రీ పరీక్షలు రాస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే మెయిన్స్ ఎగ్జామ్ జరిగే నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

**వయస్సు:** 2024, ఆగస్టు 1 నాటికి 21 - 32 ఏండ్ల మధ్య ఉండాలి. అంటే 1992, ఆగస్టు 2 - 2003, ఆగస్టు 1 మధ్య జన్మించి ఉండాలి.

- ఓబీసీలకు మూడేండ్లు, ఎస్సీ, ఎస్టీలకు ఐదేండ్లు, పీహెచ్‌సీలకు పదేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.



### ముఖ్యతేదీలు

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
చివరితేదీ: మార్చి 5
దరఖాస్తు సవరణ తేదీలు: మార్చి 6 నుంచి 12 మధ్య
ఫీజు: రూ. 100/- (ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ, మహిళా అభ్యర్థులకు ఎటువంటి ఫీజు లేదు)
వెబ్‌సైట్: https://upsc.gov.in

### ఎన్నిసార్లు రాయవచ్చు...?

- జనరల్ అభ్యర్థులు ఆరుసార్లు, ఓబీసీలు తొమ్మిది సార్లు, ఎస్సీ, ఎస్టీలు ఎన్నిసార్లయినా రాయవచ్చు. పీడబ్ల్యూడీ (ఓసీ/ఈడబ్ల్యూఎస్, ఓబీసీ) కేటగిరీ వారు తొమ్మిది సార్లు రాయవచ్చు.

**నోట్:** పైన పేర్కొన్న సర్వీసెస్‌లలో కొన్నింటికి నిర్దిష్ట శారీరక ప్రమాణాలు అవసరం. వివరాలు నోటిఫికేషన్‌లో చూడవచ్చు.

### పరీక్ష విధానం

**మొదటి దశ:** సివిల్స్ ప్రిలిమినరీ ఎగ్జామ్. ఇది ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. దీనిలో అర్హత సాధించినవారిని రెండోదశకు ఎంపికచేస్తారు.

**రెండో దశ:** సివిల్ సర్వీసెస్ మెయిన్ ఎగ్జామినేషన్. దీనిలో రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఉంటాయి.

**నోట్:** ప్రస్తుత నోటిఫికేషన్ ప్రిలిమ్స్‌కు సంబంధించినది.

ప్రిలిమ్స్‌లో రెండు పేపర్లు ఉంటాయి. 400 మార్కులు.

**పేపర్- 1**

- ఇది 200 మార్కులకు ఉంటుంది. పరీక్ష కాలవ్యవధి 2 గంటలు

**పేపర్- 2**

- 200 మార్కులు. 2 గంటల కాలవ్యవధిలో నిర్వహిస్తారు.

**గమనిక:** పేపర్- 2 కేవలం క్వాలిఫయింగ్ పరీక్ష మాత్రమే. కనీసం 33 శాతం మార్కులు వస్తే సరిపోతుంది.

- పేపర్- 1, 2 ఆబ్జెక్టివ్ (మల్టిపుల్ చాయిస్) విధానంలో ఉంటాయి.

**పరీక్ష కేంద్రాలు**

- రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్‌లో ప్రిలిమినరీ పరీక్ష నిర్వహిస్తారు.

**మిగతా 4వ పేజీలో..**

**కేశవపంతుల వేంకటేశ్వర శర్మ**